# ఉపాధ్యాయుల  బదిలీ కౌన్సిలింగ్

# మార్గదర్శకాలు

పాఠశాల విద్య శాఖ  ☼  ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## ఉపాధ్యాయుల  బదిలీ కౌన్సిలింగ్ నిర్వహణకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారులకు సూచనలు :

- ✓ తుది సీనియారిటి జాబితా ఆమోదించిన తరువాత ఎట్టి పరిస్థితులలోను తుది సీనియారిటీ జాబితాలో మార్పులు జరుగకూడదు.
- ✓ ఖాళీలకు సంబంధించి ఒక సారి Freeze  చేసిన తరువాత ఖాళీల వివరాలు మార్చడానికి అనుమతించబడదు.
- ✓ ఒకరోజుకు ఎంతమందికి కౌన్సిలింగ్ నిర్వహించాబోతున్నారో ముందుగా వివరాలు జిల్లా విద్యాశాఖాధికారులు పంపవలసి ఉంటుంది.
- ✓ పోస్ట్ కేటగిరీ వారీగా, సబ్జెక్ట్ వారీగా బదిలీ కోరు ఉపాధ్యాయులను సీనియారిటీ జాబితా ప్రకారము ఏరోజు ఏ slot లో హాజరు కావాలో తెలియచేస్తూ జిల్లా website లలో డిస్ప్లే చేయాలి.
- ✓ రెండు సబ్జెక్టులకు  ఒకే రోజు, ఒకేసారి కౌన్సిలింగ్ వేరు వేరు రూముల్లో నిర్వహించుకోవాడానికి ఏర్పాట్లు చేసుకోవచ్చు.
- ✓ కౌన్సిలింగ్ నిర్వహించవలసిన సమయము : ఉదయము 7.00 గంటల నుండి సాయంత్రము 6.00 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. ఎట్టి పరిస్థుతలలోను సాయంత్రము 6.00 గంటల తరువాత కౌన్సిలింగ్ నిర్వహించకూడదు.



## ఖాళీల వివరాలు చూసుకునేందుకు ఏర్పాట్లు :

- కౌన్సిలింగ్ హాల్ లో ప్రవేశించక ముందే తనకు కావలసిన ప్రదేశాన్ని నిర్ణహించుకునే విధంగా ఒక రూమ్ నందు ఒక కంప్యుటర్, ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయులు ఖాళీల వివరాలను చూసుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలి.




## కౌన్సిలింగ్ హాల్ నందు ఏర్పాట్లు :

- కౌన్సిలింగ్ హాల్ నందు ఒక అభ్యర్థి తనకు కావలసిన పాఠశాలను ఎంపిక చేసుకునేందుకు 90 సెకన్ల లోపుగా ఆప్షన్ ను ఫ్రీజ్ చేయవలసి ఉంటుంది. పాఠశాలను ఎంపిక చేసుకున్న తరువాత బయోమెట్రిక్ హాజరు వేసిన తరువాత అభ్యర్థి కౌన్సిలింగ్ హాల్ నుండి బయటకు వెళ్ళవలసి ఉంటుంది. ఇందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి.



## కౌన్సిలింగ్ హాల్ వెలుపల ఏర్పాట్లు :

- కౌన్సిలింగ్ హాల్ లో అభ్యర్థులు ఎంపిక చేసుకుంటున్న ప్రదేశాలను బయట ఉన్న ఉపాధ్యాయులు చూసుకునే విధంగా కౌన్సిలింగ్ హాల్ బయట స్క్రీన్ ఏర్పాటు చేసుకోవాలి.

## బదిలీ కౌన్సిలింగ్ కు హాజరయ్యే ఉపాధ్యాయులకు సూచనలు :

**కౌన్సిలింగ్ కు పాల్గొనే ముందు**

- కౌన్సిలింగ్ హాల్ కు చేరకు ముందే తాము కోరుకునే పాఠశాలను నిర్ణయించుకోవాలి. దీనికోసము కౌన్సిలింగ్ హాల్ వెలుపల ఏర్పాటు చేసిన రూమ్ నందు ఉన్న ప్రొజెక్టర్ పై ఖాళీల వివరాలు చూసుకోవాలి.

**కౌన్సిలింగ్ జరుగు సమయములో**

- కౌన్సిలింగ్ హాల్ నందు ఏర్పాటు చేసిన కంప్యుటర్, ప్రొజెక్టర్ స్క్రీన్ సహాయముతో ప్రస్తుతము ఖాళీ ఉన్న పాఠశాలను ఎంపిక చేసుకుని freeze చేయవలసి ఉంటుంది. కౌన్సిలింగ్ హాల్ నందు ASO/APO ల సహాయముతో అభ్యర్థులు నిర్దేశిత సమయములో బదిలీ కావలసిన ప్లేస్ ను ఎంపిక చేసుకోవాలి. ఒక్కో అభ్యర్థికి 90 సెకన్లకు మించి సమయము ఉండదు. ఒక్కసారి ఎంపిక చేసుకున్న స్థానాన్ని మార్చుకోవడానికి వీలుకాదు

**కౌన్సిలింగ్ పూర్తయిన తరువాత**

- అభ్యర్థి ప్లేస్ ఎంపిక చేసుకొని, కౌన్సిలింగ్ హాల్ నుండి బయటకు వచ్చిన తరువాత తన అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేది సహాయముతో cse.ap.gov.in Website నుండి బదిలీ ఉత్తర్వులను Download చేసుకుని ఆఉత్తర్వులతో సంబందిత ప్రధానోపాధ్యాయుడు/ మండల విద్యాదికారులకు అందచేసి కోరుకున్న ప్రదేశములో చేరవచ్చు.

**గమనిక :** కౌన్సిలింగ్ కు హాజరయ్యే ఉపాధ్యాయులు క్రిందివారిలో ఒకరిని సహాయకునిగా తీసుకుని వెళ్ళడానికి అనుమతించబడును.

- మహిళా ఉపాధ్యాయులకు, తమ భర్తను
- తల్లి, తండ్రులలో ఒకరిని
- సోదరుడు, సోదరి లేదా సంరక్షకుడిని

కౌన్సిలింగ్ హాల్ నందు ఎంపిక చేసుకున్న పాఠశాలలో ఉన్న ఖాళీని freeze చేయడానికి కౌన్సిలింగ్ హాల్లో ఉన్న ASO/APO సహాయాన్ని తీసుకొవచ్చును.